# ఇన్లాండ్ లెటర్ కథలు

## దారి చూపిన దేవత



రామాపురానికి చెందిన రామనాథం ఓ వాలంటీరు. సాయంత్రమయ్యేసరికి గ్రామంలోని నిరక్షరాస్యులందరిని కూడగట్టుకుని వారికి విద్యను చెప్పడమే ఆయన పని. ఓ రోజు శిరీష అనే సూపర్‌వైజర్ తనిఖీకోసం రాగా ఆమెకు అతిథి మర్యాదలు చేసాడు రామనాథం. తనిఖీ పూర్తయ్యేసరికి పొద్దు పోయినది. ఇంకా ఆమె పలుగ్రామాలు తిరగవలసిఉన్నది. వయసులో రామనాథం కన్నా రెండేళ్లు చిన్నదైనా వృత్తిలో ఉన్నత స్థానంలో ఉంది. శిరీష తనను ప్రక్క గ్రామానికి తీసుకెళ్లమంది రామనాథంతో. సరే! పదండి అంటూ ఆమెను అనుసరించాడు రామనాథం. ప్రక్క గ్రామానికి మా గ్రామానికి మధ్య రెండు మైళ్ల దూరం ఉంది. ఆమెను చూస్తూ గుక్కిళ్ళు మింగుతూ ఓ మైలువరకు అనుసరించాడు రామనాథం. ఇంక ఆమె వెనుక నడవడం ఆయన తరం కాలేదు. ధైర్యం చేసి ఆమె ప్రక్కన నడవసాగాడు. రాత్రి కనుక ఆమె ఈయనను పట్టించుకోలేదు. మరి కాస్త దగ్గరయ్యాడు. ఆమె భుజాలను తాకుతూ నడుస్తున్నాడు. ఆమె ఇదేమీ పట్టించుకోవడం లేదు. మౌనంగానే కొనసాగుతుంది నడక. ఇంతలో రామనాథం ధైర్యం చేసి ఏమండి! ఈ చీకట్లో మీకేమి అనిపించడం లేదా? అని అడిగాడు. నీవుండగా నాకేమి అనిపించడం లేదని జవాబిచ్చింది. తనకేదోరకంగా ఉందని నత్తనడక వేయసాగాడు. నడవాడానికేమైనా ఇబ్బందా మీకు? అంటూ ప్రశ్నించింది. అవునండీ! కాళ్ళు పీకేస్తున్నాయి. అయితే నా భుజాలు పట్టుకొని నడుస్తూ రా! తొందరగా పోదాం అంది శిరీష. ఇదే మంచి అవకాశమని మొదట ఎడమ భుజంపై చేయివేసి నడువసాగాడు. ఆకస్మికంగా ఆయనలో వింతమార్పులు రాసాగాయి. కొంతసేపటికి చేయి తీసి కుడిభుజంపై వేసి ఆమెను తనవైపు లాక్కున్నాడు. అప్పటికర్థమైనట్లుంది అతని ప్రవర్తన. రామనాథం ఎందుకలా ఒరిగిపోతున్నావు? నిలబడు అంది. ఏమండి కాదనకండి అంటూ బలవంతపెట్టసాగాడు రామనాథం. అప్పుడు శిరీష కోపంతో చూడు రామనాథం ఏంటి నీ పాడుబుద్ధి? ఒక ఆడది ఒంటరిగా రాత్రివూట ఒక మగాడి వెంబడి వస్తుందంటే అతనిపై ఎంత నమ్మకం ఉంటే వస్తుందో తెలుసా? కానీ నీవు వయసు ప్రభావంతో మరోలా అర్థం చేసుకున్నావు. పదిమందికి విద్యాబుద్ధులు చెప్పాల్సిన నీవు ఇలా అడ్డదారిన నడవడం సమంజసంగా లేదు. ఏకాంతంగా లభించిన ప్రతి కాంతను అనుభవించాలన్న మగబుద్ధి పోనిచ్చుకున్నావు కాదు. నీ వయసు ఉద్రేకం వల్ల అలా ప్రవర్తించినందుకు నిన్ను అపార్థం చేసుకోవడంలేదు. ప్రతి మనిషి తన కార్యనిర్వహణలో మంచి అలవాట్లు రూపొందించుకొని ఎదుటి వారి మనసులో ఆప్యాయతను, అనురాగమును గుర్తించి అన్యోన్యంగ ఉండగల్గిననాడే దేశమునకు మంచి భవిష్యత్తు ఉంటుందని హృదయానికి తాకేట్టు హితశస్త్రాల్ని రామనాథంపైకి వదిలింది. ఈ హితబోధతో రామనాథంలోని దురుద్దేశాన్ని చెదరగొట్టింది. తప్పును తెలుసుకొని శిరీషను ప్రాయశ్చిత్తం కోరాడు రామనాథం.

భవాని రెడ్డప్ప.

## నిర్భయం



సాయంత్రం ఆరు దాటింది. వేసవితాపాన్ని చూపి నిష్క్రమిస్తున్నాడు సూర్యుడు. టాంక్‌బండ్‌పై క్రమేపి రద్దీ పెరగసాగింది. ప్రశాంతమైన సంధ్యా సమయంలో అందరికీ ఎంతో హాయినిస్తుంటే ప్రసాద్ మనసు మాత్రం ప్రియనేస్తం సుమ కోసం దిక్కులు చూస్తోంది. ఇంతలో వెనుకనుంచి అతని కళ్ళని మూస్తు 'సారీ డియర్' లేటయింది. మధ్యలో ఆటో ట్రబులిస్తేను...అంటూ గొనగసాగింది సుమ.

డియర్ అర్జంటుగా ఇక్కడకు చేరుకోమని ఫోను ఎందుకు చేసావు? అడిగాడు ప్రసాద్. తన ఎదలోకి వాలిపోతూ నాకోసం వరుడిని చూస్తున్నారు అంది సుమ ప్రసాద్‌తో. ఓసి పిచ్చిదానా! ఇంతదానికెందుకు భయపడతావ్? ఆ.. మీకేం అలాగే అంటారు మగవారు కదా అంటూ కంట తడి పెడుతూ...సుమా నేను అందరిలాంటివాడనే అనుకుంటున్నావా? చూడు అమ్మానాన్నలు మంచి మూడ్‌లో ఉన్నప్పుడు మన విషయం చెప్పి కళ్ళ వెంట కారుతున్న బిందువులను తుడుస్తూ... ప్లీజ్ నాకు భయం. నీవే ఏదో ఒకటి ఆలోచించు. సరే నేనే చెప్తాగా అంటూ లేత అధరాలను స్పృశిస్తూ... ఎలా! అంటూ ప్రశ్నించింది సుమ. రేపే మీ ఇంటికి వచ్చి మీ అమ్మానాన్నలతో మన ప్రేమ విషయం మాట్లడతాను అన్నాడు ప్రసాద్. ఎందుకో డియర్ నాకు భయమేస్తోంది అంది సుమ. ఏం భయంలేదు అంతా మనమంచికే జరుగుతుంది అంటూ అక్కడినుంచి లేచారు సుమ, ప్రసాద్‌లు.

వా ఆరాధ్య దేవతకోసం ప్రాణం సైతం త్యాగం చేస్తానని మనసులో అనుకొంటూ బైక్‌ను సుమ ఇంటివైపు పోనిచ్చాడు ప్రసాద్. భయంతో సుమ ఇంటి గుమ్మం చేరుకున్నారు. డోర్ వేసి ఉండడంతో కాలింగ్‌బెల్ నొక్కిన కొద్దిసేపటికి డోర్ తెరచుకుంది. నమస్కారమండీ! చేతులు జోడించి సంస్కారంతో అన్న ప్రసాద్ మాట పూర్తవకుండానే పేరు చదువు వయస్సు ఇలా తన గురించి చకచకా నడివయస్సుగల ఆలుమగల మాటలు తననే ఆశ్చర్యపరిచాయి. వారు పలికిన స్వాగతం, చేసిన మర్యాదలు చూస్తే... ఏమి ఎరగని పిల్లలా అమ్మానాన్నల ప్రక్కన కూర్చొని వున్న సుమే భయం లేకుండా తనకంటే ముందుగానే తమ ప్రేమవిషయం చెప్పి ప్రేమకు సంపూర్ణత నిచ్చినందుకు సుమకు మనసులోనే కృతజ్ఞతలు తెలుపుకున్నాడు ప్రసాద్.

జి.డి.వి.ప్రసాద్‌రావ్.

**కొత్తరచయితలు మాత్రమే ఇన్లాండ్‌లెటర్ కథలు రాసి పంపాలి.**